

బడంగ్‌పేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రంజిత్‌రెడ్డి కుమారుడు రాజ్‌ఆర్యన్‌రెడ్డి, మేయర్ పారిజాతారెడ్డి



ఇంటింటి ప్రచారం చేస్తున్న రంజిత్‌రెడ్డి కుటుంబసభ్యులు

# రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● తండ్రికి మద్దతుగా తనయుడి ప్రచారం

సరూర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా శనివారం ఆయన తనయుడు రాజ్ ఆర్యన్‌రెడ్డి బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని పలు కాలనీల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాతా రెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి, ఈ ఎన్నికల్లో తన తండ్రి రంజిత్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చేవెళ్లలో రంజిత్‌రెడ్డి గెలిస్తేనే మహేశ్వరం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని పారిజాతారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్ద బావి సుదర్శన్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతానాయుడు, గట్టు బాలకృష్ణ, సామ వరుణ్‌రెడ్డి, రంజిత్, రోహిత్ పాల్గొన్నారు.

### అల్లీపూర్‌లో ఆర్యన్‌రెడ్డి ప్రచారం

ధారూరు, మే 4: చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా శనివారం రాత్రి ఆయన తనయుడు గడ్డం ఆర్యన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో ఆయన పర్యటించి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలిసి చేతికి గుర్తుకు ఓటు వేసి మా నాన్నను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, హన్మయ్య, బుజ్జయ్యగౌడ్, బాబా ఖాన్, అశోక్ ముదిరాజ్, అశినాష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి గోపీనగర్‌లో జగదీశ్వర్‌గౌడ్ ప్రచారం

గచ్చిబౌలి, మే 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా శనివారం శేరిలింగంపల్లి గోపీనగర్‌లో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేసి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చేవెళ్ల అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందన్నారు.

### ఎంఐజీకాలనీలో ఇంటింటి ప్రచారం

భెల్‌కాలనీ : రంజిత్‌రెడ్డికు మద్దతుగా ఆయన కుటుంబసభ్యులు భారతీనగర్ డివిజన్ పరిధిలో గల భెల్ ఎంఐజీకాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు గిరి ఆధ్వర్యంలో ప్రధాన రోడ్ల వెంట ర్యాలీ నిర్వహించి ప్రజలకు కరపత్రాలను పంచిపెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను కాలనీవాసులకు వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగారు. కాంగ్రెస్‌తోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. నాయకులు బాలయ్య, సుబ్రహ్మణ్యం, థామస్, భాస్కర్, సావిత్రి, రవీందర్‌గౌడ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



పరిగి మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి

### పరిగి మార్కెట్‌లో డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి..

పరిగి, మే 4: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జి.రంజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి కోరారు. శనివారం పరిగి మార్కెట్‌లో వ్యాపారులు, రైతులను కలిసి కాంగ్రెస్‌కు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. చేవెళ్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి పరిగి నుంచి 60వేల మెజార్టీని ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణ, మాజీ ఎంపీపీ శాంతి బాయి పాల్గొన్నారు.

### పెద్దఉమ్మెంతాల్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

పూడూరు, మే 4: ఎంపీగా రంజిత్‌రెడ్డిని గెలిపించుకుందామని పూడూరు మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దఉమ్మెంతాల్‌లో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని వారు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్లీలో ఎవరున్నా.. ఢిల్లీలో మోదీ ప్రధానిగా ఉండాలి



ఈటల రాజేందర్‌ను ఆశీర్వదిస్తున్న మహిళ



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**కూకట్‌పల్లి జోన్‌బృందం, మే 4(ఆంధ్రజ్యోతి):** గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోదీ ప్రధానిగా ఉండాలని మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం జీడిమెట్ల డివిజన్‌లోని అయోధ్యనగర్, కుత్బుల్లాపూర్, భూమిరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేశారు. ప్రజలు మంగళ హారతులతో ఈటల రాజేందర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. సైనికులకు మోదీ అండగా నిలబడి దేశ విదేశాల్లో వారి కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించారన్నారు. డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, భరత్‌సింహారెడ్డి, బక్క శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, శేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

● భౌరంపేట, నిజాంపేట్‌లో ప్రచారం

ఈటల రాజేందర్‌కు మద్దతుగా జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వరాచారి, కౌన్సిలర్ కృష్ణారెడ్డి, మున్సిపల్ ప్రధాని కార్యదర్శి నర్సింహచారిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. నిజాంపేట్ 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రణీత్ గ్రేటెడ్ కమ్యూనిటీ సర్కిల్‌లో ఈటలను గెలిపించాలని కోరారు. శ్రీనివాస్‌రెడ్డి, విఘ్నాన్‌రెడ్డి, సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

● సుచిత్రలో ఎమర్జింగ్ భారత్ కార్యక్రమంలో..

సుచిత్రలో నిర్వహించిన కార్యక్రమంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ దేశాన్ని ప్రపంచంలో తలెత్తుకునే విధంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేశారన్నారు. చరిత్రలను మార్చే శక్తి ప్రజలకు మాత్రమే ఉంటుందని, గ్రామ సర్పంచులు మొదలుకొని దేశ ప్రధానమంత్రి వరకు ప్రజలే తమ ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటారన్నారు.

● కాంగ్రెస్, బీఆర్ఎస్ వల్ల ఒరిగిందేమీ లేదు

**కుత్బుల్లాపూర్:** దేశాభివృద్ధి జరగాలన్నా, ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలన్నా, మౌలిక వసతులు సమకూరాలన్నా అది కేవలం బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధి వెంకటేశ్వరనగర్, మోదీ బిల్డర్స్‌లో నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ సమావేశంలో ఆయన శనివారం పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా ఏదీ నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఇక్కడ ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు మల్లారెడ్డి, భరత్‌సింహారెడ్డి, వాసు పాల్గొన్నారు.

### హయత్‌నగర్ ఏరియాలో కార్పొరేటర్ ప్రచారం

హయత్‌నగర్ : మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ శనివారం మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి డివిజన్ పరిధిలోని సీఎస్ఆర్ కాలనీ, గ్రీన్ సిటీకాలనీ, చండీశ్వరికాలనీ, గాయత్రినగర్‌కాలనీ, వీరన్నగుట్టకాలనీ, స్వాతి రెసిడెన్సీ, బొమ్మలగుడి ప్రధాన రోడ్డుగుండా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బీజేపీకే ఓటు వేసి ఈటలను గెలిపించాలని కార్పొరేటర్ కోరారు. బీజేపీ నాయకులు, బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ ప్రచారం

కొత్తపేట : మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్‌బీనగర్ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి సుధాకర్ బతికిన విజ్ఞప్తి చేశారు. సుధాకర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఈటలకు మద్దతుగా శనివారం కొత్తపేట డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ఎల్‌కాలనీ, కొత్తపేట విలేజీ, హరిజనబస్తీ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షుడు కొమ్ము శేఖర్, నాయకులు పరశురాం, నర్సింహరాజు, నాగరాజు పాల్గొన్నారు.



### రాజీవ్‌గాంధీనగర్ - 2లో సమస్యల పరిష్కారానికి కృషి: పవన్‌కుమార్

కొత్తపేట : రాజీవ్‌గాంధీనగర్ - 2 సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన రాజీవ్‌గాంధీ నగర్ -2 బస్తీలో పర్యటించారు. పాత వాటర్ పైప్‌లైన్లతో సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆయనకు విన్నవించారు. సరిపడా నీరు సరఫరా కావడం లేదని, లైన్‌మన్ అందుబాటులో ఉండడంలేదని అన్నారు. పవన్‌కుమార్ మాట్లాడుతూ జలమండలి అధికారులను సంప్రదించి, సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎక్కువ సామర్థ్యం గల పైప్‌లైన్‌లు ఏర్పాటు చేయాలని ఆయన జలమండలి అధికారులను కోరారు. బస్తీ అధ్యక్షుడు రాజునాయక్, కిషన్, రాము పాల్గొన్నారు.





కాసానికి మద్దతుగా ప్రచారం చేస్తున్న వెంకట్‌రెడ్డి తదితరులు

### కాసాని గెలిస్తేనే మహేశ్వరం సమగ్రాభివృద్ధి

సరూర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిస్తేనే మహేశ్వరం నియోజకవర్గం సమగ్రాభివృద్ధి సాధిస్తుందని అల్మాస్‌గూడ ఎంపీటీసీ మాజీ సభ్యుడు, అల్మాస్‌గూడ 4వ డివిజన్ కార్పొరేటర్ సంరెడ్డి స్వప్నారెడ్డి భర్త వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన అల్మాస్‌గూడ పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరంలో మాజీ మంత్రి సబితారెడ్డి ఇప్పటికే కోట్లాది రూపాయలతో ఎంతో అభివృద్ధి చేశారని, ఇదే పార్టీకి చెందిన ఎంపీ సైతం గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంరెడ్డి సంజీవరెడ్డి, సంపెల్లి మహేందర్‌రావు, రాజేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీశైలం పాల్గొన్నారు.

# అట్టహాసంగా అందెల జన్మదిన వేడుకలు

సరూర్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ జన్మదిన వేడుకలు శనివారం నాదర్‌గుల్‌లోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాదర్‌గుల్ గ్రామంలో బీజేపీ నాయకుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అందెలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేయించి శాలువాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అందెల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆయనను శాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందెల మాట్లాడుతూ మహేశ్వరంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తామని, నాయకులు, కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి దేశంలో మళ్లీ మోదీ ప్రధాని కావడానికి మద్దతు పలకాలని అన్నారు. ఎన్నికల్లో గెలిచినా ఓడినా ప్రజల మధ్య ఉండేవాడే నిజమైన నాయకుడని ఆయన పేర్కొన్నారు. తన జీవితాంతం ప్రజల కోసమే పని చేస్తానని, కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటానని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీజేపీ బడంగ్‌పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, గుడెపు ఇంద్రసేన, తోట శ్రీధర్‌రెడ్డి, రామోజి అమితా శ్రీశైలంచారి, దడిగె శంకర్, అనితాప్రభాకర్, గౌర రమాదేవిశ్రీనివాస్, బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్, నిమ్మల రవికాంత్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అందెల శ్రీరాములుయాదవ్‌కు కేక్ తినిపిస్తున్న నిమ్మల శ్రీకాంత్‌గౌడ్

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి

● మధుయాష్కీగౌడ్

చంపాపేట : నాయకులు, కార్యకర్తలు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. చంపాపేట డివిజన్ దుర్గానగర్‌కాలనీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బత్తుల శ్రీనివాస్ రెడ్డి శనివారం కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో మధుయాష్కీగౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు దుర్గారెడ్డి, సూదిని రాంరెడ్డి, నిష్కాంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, గౌతంరెడ్డి, గోపాల్‌ముదిరాజ్ పాల్గొన్నారు.



మధుయాష్కీగౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న శ్రీనివాస్‌రెడ్డి

### మహిళల మద్దతుతో నా గెలుపు ఖాయం: సునీత

వనస్థలిపురం, మే 4(ఆంధ్ర జ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా పాలనకు ఆకర్శితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. పార్టీ ఎల్‌బీనగర్ సీనియర్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో నాగోల్‌కు చెందిన రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మహిళా ప్రధాన కార్యదర్శి మన్నెం అరుణమ్మ తన అనుచరులతో కలిసి సునీతా మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు సునీతామహేందర్‌రెడ్డి వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలు పెద్ద సంఖ్యలో తనకు మద్దతుగా పార్టీలో చేరడంతో తన విజయం ఖాయమైందన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.



బీజేపీ మహిళా నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి

### మోదీతోనే అన్ని వర్గాలకు న్యాయం: మాధవీలత

సైదాబాద్, మే 3 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీతోనే దేశంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత అన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్ వినయ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ ఓబీసీ మోర్చా ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. పదేళ్ల పాలనలో అవినీతి లేకుండా పేదల సంక్షేమం కోసం, దేశ ప్రగతి కోసం మోదీ పనిచేశారని తెలిపారు. తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని కేంద్రంలో ఒక మైనార్టీని, దళితుడిని, గిరిజన బిడ్డను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదేనని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలనేది బీజేపీ లక్ష్యమని అన్నారు. మరోసారి మోదీని ప్రధానిగా గెలిపించాలని, హైదరాబాద్ నుంచి నన్ను ఎంపీగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, అధికార ప్రతినిధి వీరేందర్‌యాదవ్, నేతలు సహదేవ్‌యాదవ్, నిరంజన్‌యాదవ్, కార్పొరేటర్లు జంగం శ్వేతామధుకర్‌రెడ్డి, అరుణారవీందర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం

హయత్‌నగర్, మే 4(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని హయత్‌నగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. హయత్‌నగర్‌లోని శ్రీచైతన్య హైస్కూల్ వద్ద సుమారు(35) సంవత్సరాల వయస్సుల వ్యక్తి శవమై పడి ఉన్నాడని స్థానికులు శుక్రవారం ఉదయం పది గంటలకు 100కు ఫోన్ చేశారు. దీంతో హయత్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని స్వాధీనం చేసుకున్నారు. శవంపై స్వల్ప గాయాలు ఉండడంతో పోలీసులు అనుమానంతో స్థానికంగా ఉన్న సీసీ పుటేజీలను పరిశీలించారు. తాగిన మైకంలోనే పడి చనిపోయినట్లు సీసీ పుటేజీల ద్వారా తెలిసింది. గురువారం సదరు వ్యక్తి పూటుగా మద్యం సేవించి అక్కడ తిరిగినట్లు స్థానికులు చూసినట్లు పోలీసులు తెలిపారు. తాగిన మైకంలో కింద పడుతుంటే కొంత మంది అతడిని తీసుకు వచ్చి ప్రైవేటు పాఠశాల గేటు వద్ద పడుకోబెట్టారు. సదరు వ్యక్తి అక్కడే పడి చనిపోయినట్లు పోలీసులు తేల్చారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, మే 4(ఆంధ్రజ్యోతి): ఎల్లప్పుడు ప్రజల మధ్య ఉండే మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వనస్థలిపురం డివిజన్‌లోని పోలీస్‌స్టేషన్ వెనుకాల పార్క్, జయశంకర్ పార్క్‌లో వాకర్స్ సభ్యులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ నియోజకవర్గంలో లేని పార్కులు ఎల్‌బీనగర్‌లో ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో రెండు స్విమ్మింగ్ పూల్స్ నిర్మించామని తెలిపారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్సే : ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల, మే 4 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేవలం బీఆర్ఎస్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ ఎన్నికల రోడ్‌షో షాపూర్‌నగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను లోకల్ అని, బీజేపీ అభ్యర్థి హుజూరాబాద్ నుంచి, కాంగ్రెస్ అభ్యర్థి తాండూరు నుంచి వచ్చారని ప్రజలు ఆలోచించి అందరికి అందుబాటులో ఉండే నాకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కార్పొరేటర్‌లు మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, బాలరాజుయాదవ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి : ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్ సున్నం చెరువు పార్కులో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్‌తో మాట్లాడుతూ కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసినవేనని పేర్కొన్నారు. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ సబీహాబేగం, గౌసుద్దీన్, ఐలయ్య, వీరారెడ్డి, నూర్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడిపై దాడి

● దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

వనస్థలిపురం, మే 4(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం వనస్థలిపురం ఏ టైప్ క్వాటర్స్‌లో శనివారం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహయాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో స్వంత పార్టీకి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఒక్కసారిగా నర్సింహయాదవ్‌పై పిడిగుద్దులతో దాడికి పాల్పడ్డారు. దీంతో అక్కడ ఉన్న కాంగ్రెస్ శ్రేణులు డివిజన్ అధ్యక్షునిపై స్వంత పార్టీ నేతలు దాడికి దిగడంతో పార్టీ శ్రేణులు ఆశ్చర్యానికి గురైయ్యారు. దాడి మరింత పెద్దగా జరగకుండా అక్కడ ఉన్న పార్టీ నాయకులు, మహిళలు దాడికి పాల్పడుతున్న వారిని అడ్డుకుని అక్కడ నుంచి పంపించేశారు. వెంటనే తనపై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నర్సింహయాదవ్ వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడి జరిగిన విషయాన్ని పోలీసులకు వివరిస్తుండగా నర్సింహయాదవ్ ఒక్కసారిగా కిందపడిపోవడంతో పార్టీ నాయకులు సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీగౌడ్ ఆస్పత్రికి వెళ్లి నర్సింహయాదవ్‌ను పరామర్శించారు. బాధితుని ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన 7గురిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపారు.